# 6 నెలలు - 4 ఏళ్ల వయసు పిల్లల కోసం అప్‌డేట్ చేయబడిన COVID-19 వ్యాక్సిన్ సిఫార్సులు



అప్‌డేట్ చేయబడిన 2023-2024 COVID-19 వ్యాక్సిన్, COVID-19 కారణంగా చిన్న పిల్లలు తీవ్రంగా జబ్బుపడడం, ఆసుపత్రిపాలవ్వడం, చివరికి మరణించడం నుండి రక్షించగలదు. COVID-19 వ్యాక్సిన్లు సమర్థవంతంగా పనిచేస్తున్నప్పటికీ, అవి అందించే రక్షణ కొంతకాలానికి తగ్గిపోతున్నట్లు అధ్యయనాల్లో తేలింది.

***కాబట్టి, ఆ రక్షణ ఎప్పటికీ ఉండాలంటే COVID-19 వ్యాక్సినేషన్ విషయంలో అప్ టూ డేట్‌గా ఉండడమనేది అత్యంత ఉత్తమ మార్గం.***

COVID-19 వ్యాక్సిన్ విషయంలో అప్ టూ డేట్‌గా ఉండడానికి మీ చిన్నారి ఎన్ని డోసులు తీసుకోవాలో తెలుసుకోవడానికి క్రింది చార్టు చూడండి.

| వ్యాక్సిన్ బ్రాండ్ | వయసులు | వ్యాక్సిన్ వేయించుకోని పిల్లల కోసం డోసులు | *గతంలో COVID-19 వ్యాక్సిన్(లు) వేయించుకున్న పిల్లలు* |
|---|---|---|---|
| *Pfizer* | 6 నెలలు – 4 ఏళ్ల వయసు | **1వ డోసు**: అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్.<br>**2వ డోసు**: 1వ డోసు తీసుకున్న 3-8 వారాల తర్వాత, అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్.<br>**3వ డోసు**: 2వ డోసు తీసుకున్న కనీసం 8 వారాల తర్వాత, అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్. | **గతంలో 1 డోసు తీసుకున్నవారు:**<br>ఒరిజినల్ డోసు తీసుకున్న 3-8 వారాల తర్వాత, అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ 2వ డోసు.<br>అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ 2వ డోసు తీసుకున్న 8 వారాల తర్వాత 3వ డోసు.<br>**2 లేదా అంతకంటే ఎక్కువ డోసులు తీసుకుని ఉంటే:**<br>చివరి డోసు తీసుకున్న కనీసం 8 వారాల తర్వాత అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ 1 డోసు. |
| *Moderna* | 6 నెలలు – 4 ఏళ్ల వయసు | **1వ డోసు**: అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్.<br>**2వ డోసు**: 1వ డోసు తీసుకున్న 4-8 వారాల తర్వాత, అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ | **గతంలో 1 డోసు తీసుకుని ఉంటే:**<br>అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ చివరి డోసు తీసుకున్న 4-8 వారాల తర్వాత 1 డోసు.<br>**2 లేదా అంతకంటే ఎక్కువ డోసులు తీసుకుని ఉంటే:**<br>అప్‌డేట్ చేయబడిన 2023-2024 వ్యాక్సిన్ చివరి డోసు తీసుకున్న 4-8 వారాల తర్వాత, 1 డోసు. |
| *Novavax* | 12 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్నవారికి Novavax అందుబాటులో లేదు. | | |

*మీకు రోగనిరోధక శక్తి ఓ మోస్తరుగా, లేదా చాలా తీవ్రంగా బలహీనంగా ఉంటే మార్గదర్శకాలు మరోలా ఉంటాయి.*

**ఇటీవలే SARS-CoV-2 ఇన్ఫెక్షన్ బారిన పడినవారు **వారిలో రోగ లక్షణాలు కనిపించినప్పటి నుండి లేదా టెస్టులో పాజిటివ్ వచ్చినప్పటి నుండి (ఇన్ఫెక్షన్ ఉన్నా రోగ లక్షణాలు లేకపోతే) 3 నెలలు ఆగి వారి COVID-19 వ్యాక్సిన్ డోసు వేయించుకోవడం గురించి ఆలోచించవచ్చు.** అధ్యయనాలు సూచిస్తున్న ప్రకారం (ఇంగ్లీషులో), ఇన్ఫెక్షన్‌కు, వ్యాక్సినేషన్‌కు మధ్య కాలవ్యవధి పెరిగితే, వ్యాక్సినేషన్ వల్ల రోగ నిరోధక శక్తి ప్రతిస్పందన మరింత పెరిగే అవకాశం ఉంది. అలాగే, ఇన్ఫెక్షన్‌కి గురైన తర్వాత కొన్ని వారాల నుండి నెలల వరకు రీఇన్ఫెక్షన్ ప్రమాదం తగ్గినట్టు గమనించారు. ఇన్ఫెక్షన్ వచ్చిన తర్వాత, డోసు తీసుకోవడాన్ని ఆలస్యం చేయాలో లేదో నిర్ణయిస్తున్నప్పుడు, COVID-19 కారణంగా తీవ్రమైన వ్యాధికి గురయ్యే ప్రమాదం, సమాజంలో COVID-19 తీవ్రత, లేదా ప్రాబల్యం కలిగిన SARSCoV-2 స్ట్రెయిన్ లక్షణాలు లాంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.*

Vaccinate WA

Washington State Department of HEALTH

DOH 688-003 | December 2023 Telugu ఈ పత్రాన్ని మరొక ఫార్మాట్‌లో అభ్యర్థించడానికి, 1-800-525-0127 కు కాల్ చేయండి.
బధిరులైన లేదా వినికిడి లోపం ఉన్న వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay) కు కాల్ చేయండి లేదా doh.information@doh.wa.gov కు ఇమెయిల్ పంపండి.